కష్టమర్ల విశ్వాసానికి..
పారదర్శక విధానాలకు..
ప్రతిరూపం
MESARA
Infra Developers Limited

# BNS
BHARAT NEWS SPECTRUM
ది న్యూ వాయిస్ ఆఫ్ న్యూ భారత్

కష్టమర్ల విశ్వాసానికి..
పారదర్శక విధానాలకు..
ప్రతిరూపం
MESARA
Infra Developers Limited

సంపుటి - 01 సంచిక -217 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ 18-08-2026 మంగళవారం పేజీలు : 4



# బీజేపీలో బిగ్ చేంజ్

- బీజేపీలో భారీ మార్పులు
- స్మృతికి కీలక బాధ్యతలు
- పురందేశ్వరి, రామ్ మాధవ్‌కు ప్రమోషన్
- 13 మంది ఉపాధ్యక్షుల నియామకం
- ఆరుగురు మహిళలకు కీలక పదవులు
- డీకే అరుణకు బిగ్ షాక్
- తెలంగాణకు నో ప్లేస్
- ఎన్నికల వేళ బీజేపీ బిగ్ టీమ్
- కొత్త కార్యవర్గంతో బీజేపీ దూకుడు

**న్యూస్ డెస్క్, 17 ఆగష్టు (బిఎన్ఎస్):** భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో భారీ సంస్థాగత మార్పులు చోటుచేసుకున్నాయి. బీజేపీ సోమవారం కొత్త కార్యవర్గాన్ని ప్రకటించింది. జాతీయ ప్రధాన కార్యదర్శిగా స్మృతి ఇరానీకి బాధ్యతలు అప్పగించారు. అలాగే, మరో 13 మందిని జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించగా.. ఆరుగురు మహిళలే కావడం విశేషం. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రాంమాధవ్, పురందేశ్వరిలతో పాటు రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ నాయకురాలు వసుంధర రాజే సింధియా అవకాశం దక్కింది. అయితే, తెలంగాణ నుంచి ఎవరికీ చోటుదక్కలేదు. ఇప్పటి వరకూ ఉపాధ్యక్షురాలిగా ఉన్న మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణను తప్పించారు.

జాయింట్ కో-ఆర్డినేటర్‌గా ఏపీకి చెందిన విష్ణువర్ధన్ రెడ్డి, కేంద్ర కార్యాలయం ఇంఛార్జ్‌గా తరుణ్ చుగ్‌కు బాధ్యతలు అప్పగించారు. ఓబీసీ విభాగం అధ్యక్షుడిగా ఉన్న లక్ష్మణ్‌ను తప్పించి అమర్‌పాల్ మౌర్యను నియమించారు.

మిగతాది 2 లో..

# దమ్ముంటే అసెంబ్లీకి రండి

- వైసీపీకి చంద్రబాబు సవాల్
- డీఎస్సీ నియామకాలపై క్లారిటీ
- వైసీపీ ఆరోపణలకు కౌంటర్
- డీఎస్సీలో అవినీతికి తావులేదు
- 148 రోజుల్లో డీఎస్సీ పూర్తి
- టీచర్ పోస్టుల భర్తీపై కీలక ప్రకటన



**న్యూస్ డెస్క్, 17 ఆగష్టు (బిఎన్ఎస్):** మెగా డీఎస్సీ నియామకాల అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శాసనసభలో కీలక వ్యాఖ్యలు చేశారు. విద్యార్థులకు మంచి విద్యతో పాటు నైపుణ్యాలను అందిస్తే అత్యుత్తమ మానవ వనరులుగా తీర్చిదిద్దవచ్చనే విశ్వాసంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఐటీ రంగాన్ని ప్రోత్సహించడం ద్వారా టెక్నాలజీ రంగంలో ప్రపంచస్థాయి మానవ వనరులను తయారు చేశామని పేర్కొన్నారు. విద్యారంగాన్ని తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ప్రోత్సహించిందని చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా విద్యారంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టారని,

2 లో

# తెలంగాణ ఎంపీలపై సీరియస్ కేసులు



2 లో

- 14 మంది ఎంపీలపై క్రిమినల్ కేసులు
- 12 మందిపై తీవ్ర నేరారోపణలు
- దేశవ్యాప్తంగా 4,192 కేసులు పెండింగ్
- పదేళ్లుగా తేలని 519 కేసులు

# తెలంగాణ ఓటర్లకు ఎన్నికల సంఘం షాక్..!

- 93 లక్షల ఓటర్లకు నోటీసులు
- 32 లక్షల ఓట్లపై సందేహాలు
- 61 లక్షల పేర్లలో తేడాలు
- ఓటు కొనసాగాలంటే డాక్యుమెంట్లు
- ఓటర్లకు ఈసీ కీలక ఆదేశాలు
- మ్యాపింగ్ కాని ఓట్లపై నోటీసులు



2 లో


**న్యూస్ డెస్క్, 17 ఆగష్టు (బిఎన్ఎస్):** రాష్ట్రంలో సమగ్ర ఓటరు సవరణ ముసాయిదా ఓటర్ల జాబితాను ఇవాళ ప్రకటించనున్నారు. పోలింగ్ స్టేషన్లు, మండలాల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు. ఈ ముసాయిదా జాబితాపై అభ్యంతరాలను సెప్టెంబర్ 16 వరకు స్వీకరిస్తారు. నోటీసులు జారీ చేయడం, వాటికి సమాధానాలను అక్టోబరు 15 వరకు స్వీకరిస్తారు. రాష్ట్రంలో 3,38,26,448 మంది ఓటర్లు ఉండగా ఇందులో 78.30 శాతం ఓటర్లు 2,64,87,214 తమ ఎన్యూమరేషన్ ఫారాలను అందించారు. మరొక 21.70 శాతం ఓటర్లు 73,39,234 మంది ఎన్యూమరేషన్ ఫారాలను అందించలేదు.

# సైకోటిక్ మూడ్‌లో డార్లింగ్!



4 లో

# ఈ-కేవైసీపై కీలక ప్రకటన




2 లో

- ఈ-కేవైసీ గడువు మరో వారం పొడిగింపు
- ఆగస్టు 23 వరకు ఈ-కేవైసీకి ఛాన్స్
- సర్వర్ సమస్యలతో వినియోగదారుల అవస్థలు
- డిజిటల్ సిస్టమ్స్‌పై పెరిగిన ఒత్తిడి
- కేంద్రాల వద్ద గంటల తరబడి ఎదురుచూపులు
- ఫేషియల్, బయోమెట్రిక్ వెరిఫికేషన్‌లో జాప్యం

# కోర్టు స్టేపై సర్కార్ సీరియస్

- కళ్యాణలక్ష్మికి బిగ్ రిలీఫ్
- షాదీ ముబారక్‌పై కీలక ప్రకటన
- పథకాలపై పొన్నం కీలక హామీ
- స్టేపై డివిజన్ బెంచ్‌కు అప్పీల్
- లబ్ధిదారులకు పొన్నం భరోసా
- పథకాలు రద్దు చేసే ప్రసక్తే లేదు
- రూ.16 వేల కోట్లకు పైగా ఖర్చు




2 లో

**న్యూస్ డెస్క్, 17 ఆగష్టు (బిఎన్ఎస్):** రాష్ట్రంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలుకు తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సోమవారం సెక్రటేరియట్‌లో మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పథకాలపై ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ మొసలి కన్నీరు కారుస్తూ నిరసనలు తెలుపుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులు విడుదల చేస్తున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల కారణంగా నిధుల విడుదల ఆలస్యమైనప్పటికీ, తాము బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నామని పేర్కొన్నారు.

**హైకోర్టు స్టేపై డివిజన్ బెంచ్‌కు అప్పీల్..**

కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టులో దాఖలైన రిట్ పిటిషన్‌లో పథకానికి సంబంధించి గతంలో జారీ చేసిన 8 జీవోలపై హైకోర్టు ఆగస్టు 12న మధ్యంతర ఆదేశాలు ఇస్తూ సెప్టెంబర్ 9 వరకు నిలిపివేత విధించిందని మంత్రి పొన్నం తెలిపారు. ఈ పథకాన్ని పూర్తిగా ఎత్తివేయలేదని, కేవలం రాజకీయ పిటిషన్ల కారణంగా స్టే ఇచ్చారని వివరించారు.

# మోదీ వ్యాఖ్యలపై డీఎన్‌పీ దుమారం

- రాత్రికి రాత్రే భారీ ఫాలోవర్స్
- సోషల్ మీడియాలో కొత్త సెటైరికల్ పార్టీ
- మోడీ వ్యాఖ్యలపై ఆన్‌లైన్ నిరసన
- డిజిటల్ ఉద్యమాలకు పెరుగుతున్న ఆదరణ
- సీజీపీ తరహాలో డీఎన్‌పీ హల్‌చల్
- మారుతున్న రాజకీయ ఉద్యమ రూపాలు
- 'దిమాగీ నక్సల్స్' పేరుతో కొత్త ఖాతా

# 22-ఏ భూములపై బిగ్ రిలీఫ్

- పొంగులేటి కీలక ఆదేశాలు
- భూ బాధితులకు మంత్రి భరోసా
- 22-ఏ పేరుతో వేధిస్తే సహించం
- భూముల రికార్డులపై సమగ్ర పరిశీలన
- ప్రజలను తిప్పుకోవద్దన్న మంత్రి
- భూ ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నంబర్
- నిజమైన హక్కుదారులకు న్యాయం




**న్యూస్ డెస్క్, 17 ఆగష్టు (బిఎన్ఎస్):** రాష్ట్రంలో నిషేధిత భూముల జాబితాలో ప్రైవేటు ఆస్తులు, భూములు చేరడం వాటి యజమానులను అయోమయానికి గురిచేస్తున్న వేళ 22 ఏ భూములపై ఉన్నతాధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. 22-ఏను భూతంగా చూపించి ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని, జాప్యం చేయకుండా ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. 22-ఏ లో భూమి ఉందనే ఒక్క కారణంతో ప్రజలను తిరస్కరించవద్దని అసలు ఆ భూమి నిషేధిత జాబితాలోకి ఎందుకు వచ్చిందో పరిశీలించాలని, సంబంధింత రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు.

2 లో

# రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో భారీ ఊరట

- హైకోర్టు ఆదేశాలపై సుప్రీం స్టే
- సీబీఐ, ఈడీ దర్యాప్తుపై బ్రేక్
- హైకోర్టు విచారణకు తాత్కాలిక నిలుపుదల
- సహజ న్యాయంపై ధర్మాసనం కీలక ప్రశ్నలు
- దర్యాప్తు సంస్థలపై సుప్రీం అసంతృప్తి
- ప్రతివాదులకు సుప్రీం నోటీసులు

2 లో

# కర్ణాటకకు సుప్రీం కీలక ఆదేశం

- తమిళనాడుకు నీటి విడుదలపై స్పష్టత
- కావేరీ జలాలపై మరోసారి వివాదం
- రోజుకు 12 వేల క్యూసెక్కుల నీరు
- నీటి కొరతను ప్రస్తావించిన కర్ణాటక
- సుప్రీంకోర్టును ఆశ్రయించిన తమిళనాడు
- రైతుల ప్రయోజనాలపై డీకే శివకుమార్ వ్యాఖ్యలు

2 లో

# మోదీ వ్యాఖ్యలపై డీఎన్‌పీ దుమారం




**న్యూస్ డెస్క్, 17 ఆగష్టు (బిఎన్ఎస్):** కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన సోషల్ మీడియా ప్రచారం, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమం సక్సెస్ కావడంతో ఇతర అంశాలపై కూడా ఇదే తరహా నరసనలు ఆన్ లైన్ ఉద్యమాలు పొట్టుకువస్తున్నాయి. సుప్రీంకోర్టు ప్రధాన నాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేసిన బొద్దింకల వ్యాఖ్యలు దేశ రాజకీయాలనే షేక్ చేయగా తాజాగా ప్రధాని నరేంద్ర మోదీ స్వాతంత్య్ర దినోత్సం సందర్భంగా ఎర్రకోట నుంచి చేసిన ప్రసంగం మరో ఆన్ లైన్ ఆందోళకు వేదికగా మారింది. మోడీ తన స్పీచ్ లో దిమాగీ నక్సల్స్ అనడం తీవ్ర దుమారం రేపుతోంది. మోడీ వ్యాఖ్యలకు కౌంటర్ గా తాజాగా సోషల్ మీడియాలో 'దిమాగీ నక్సల్ జనతా పార్టీ ' (డిఎన్పి) పేరుతో కొత్తగా సెటైరికల్ ఖాతా ప్రత్యక్షం కావడం సంచలనంగా మారింది.

రాత్రికి రాత్రే భారీగా ఫాలోవర్స్:

వెలుగులోకి వచ్చిన 24 గంటల్లోనే 'దిమాగీ నక్సల్ పార్టీ' ఇన్‌స్టాగ్రామ్ ఖాతా 2,04,000 (204కె) ఫాలోవర్లను సంపాదించి రికార్డు సృష్టించింది. ఈ అకౌంట్‌కు 77 పోస్టలను పోస్ట్ చేయగా, సుమారు 38 మందిని ఫాలో అవుతోంది. దీంతో సీజేపీ తరహాలోనే దిమాగీ నక్సల్ పార్టీ కూడా ఇప్పుడో ఉద్యమంగా మారుతుందా అనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. అయితే ఈ దిమాగీ నక్సల్స్ పార్టీతో పాటు దిమాగీ నక్సల్ జనతా పార్టీ పేరుతో ఉన్న మరొక ఖాతాకు కూడా వేలలో ఫాలోవర్లు చేరారు. ఆలోచించండి, పరిశోధించండి, ప్రతిఘటించండి అనే నినాదంతో ఈ ఖాతాలు నడుస్తున్నాయి. ఆగస్టు 2026లో ప్రారంభమైన తమ ఖాతాపై సైబర్ దాడులు జరుగుతున్నాయని, గొంతులను అణచివేసే ప్రయత్నం చేస్తున్నారంటూ దిమాగీ నక్సల్ పార్టీ ఌ వేదికగా ఆరోపించింది. తాము భగత్ సింగ్ సిద్ధాంతాలను అనుసరిస్తున్నామని పోస్టులలో వెల్లడించింది.

మారుతున్న ఉద్యమరూపాలు:

దేశంలో హ్యాట్రిక్ విజయం సాధించి మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గతంలో పెద్దగా తీవ్రస్థాయి ఉద్యమాలేవీ ఊపందుకోలేదు. అయితే, నీట్ పరీక్ష వివాదం తీవ్ర కలకలం రేపిన వేళ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన డిజిటల్ ఆందోళన అనూహ్య విప్లవంగా మారింది. సీజేపీ నేతృత్వంలో సాగిన ఈ ఉద్యమానికి ఊహించని రీతిలో మద్దతు లభించడంతో కేంద్ర ప్రభుత్వం డిఫెన్స్‌లో పడక తప్పలేదు. సీజేపీ పోరాట తీవ్రతకు దిగివచ్చిన మోడీ సర్కార్ ఎట్టకేలకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయించాల్సి వచ్చింది. కాక్రోచ్?ల ఉద్యమం సక్సెస్ కావడంతో ఆ వెంటనే సోషల్ మీడియాలో రిజర్వేషన్ హటావో ఆందోళన్(ఆర్‌హెచ్ఏ), ఇథనాల్ బ్లెండెడ్ కు నిరసనగా ఈ-20 జనతా పార్టీ పేరుతో మరో సెటైరికల్ పార్టీ పుట్టుకు వచ్చాయి. ఈ పెండు అంశాలపై దేశవ్యాప్తంగా మంచి ఆధరణే వచ్చింది. ఈ నేపథ్యంలో తాజాగా మోడీ వ్యాఖ్యలకు నిరసనగా దిమాగీ నక్సల్స్ పేరుతో కొత్త ఖాతా పుట్టుకురావడం దేశంలో మారుతున్న ఉద్యమరూపాలకు నిదర్శనం అనే టాక్ వినిపిస్తోంది.

# కర్ణాటకకు సుప్రీం కీలక ఆదేశం



**న్యూస్ డెస్క్, 17 ఆగష్టు (బిఎన్ఎస్):** కావేరీ నదీ జలాల పంపకాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. తమిళనాడుకు నీటిని విడుదల చేయాలన్న కావేరీ వాటర్ మేనేజ్మెంట్ అథారిటీ ఆదేశాలను కచ్చితంగా పాటించాలని కర్ణాటక ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచనప్రాయంగా స్పష్టం చేసింది. కావేరీ వాటర్ రెగ్యులేషన్ కమిటీ సిఫార్సు మేరకు, తమిళనాడుకు రోజుకు 12,000 క్యూసెక్కుల చొప్పున 12 రోజుల పాటు నీటిని విడుదల చేయాలని కావేరీ వాటర్ మేనేజ్మెంట్ అథారిటీ ఇటీవల ఆదేశించింది. ఈ ఆదేశాలను అమలు చేయడంలో కర్ణాటక విఫలమైందంటూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ కేసును విచారించిన సర్వోన్నత న్యాయస్థానం, అథారిటీ జారీ చేసిన ఆదేశాలను విస్మరించకూడదని స్పష్టం చేసింది. గతకొన్ని రోజులుగా నిర్ణీత పరిమాణంలో నీరు అందడం లేదని, దీనివల్ల తమ రాష్ట్రంలోని సాగునీటి అవసరాలు దెబ్బతింటున్నాయని తమిళనాడు ప్రభుత్వం వాదిస్తోంది.

వివాద నేపథ్యం..

కర్ణాటకలోని కావేరీ బేసిన్ జలాశయాలకు ఈ ఏడాది ఆశించిన స్థాయిలో ఇన్ఫ్లో లేదని, రాష్ట్రంలో తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొన్నాయని కర్ణాటక ప్రభుత్వం వాదిస్తోంది. తమ నాలుగు ప్రధాన జలాశయాల్లో (కృష్ణరాజ సాగర్, కబిని, హారంగి, హేమావతి) సగటు కంటే 47% తక్కువ నీరు మాత్రమే ఉందని కర్ణాటక పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కావేరీ వాటర్ మేనేజ్మెంట్ అథారిటీ నిర్ణయాలను ఇరు రాష్ట్రాలు పాటించాల్సి ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో నీటి లభ్యతను బట్టి ఘర్షణలు కొనసాగుతూనే ఉన్నాయి. కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఈ అంశంపై స్పందిస్తూ, రాష్ట్రంలోని నీటి లభ్యతను, రైతుల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని తదుపరి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. న్యాయ నిపుణులతో చర్చించి, సుప్రీంకోర్టులో తదుపరి వాదనలు వినిపించేందుకు కర్ణాటక ప్రభుత్వం సిద్ధమవుతోంది.

# రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో భారీ ఊరట



**న్యూస్ డెస్క్, 17 ఆగష్టు (బిఎన్ఎస్):** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు సోమవారం స్టే విధించింది. రాహుల్ గాంధీపై దర్యాప్తు జరపాలని, నివేదికలు సమర్పించాలని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. ఈ కేసులో ఎటువంటి దర్యాప్తు నివేదికలను అలహాబాద్ హైకోర్టుకు లేదా మరే ఇతర సంస్థకు సమర్పించవద్దని సీబీఐ, ఈడీ లను సుప్రీం కోర్టు ఆదేశించింది. అలహాబాద్ హైకోర్టులో ఈ కేసుపై జరుగుతున్న విచారణను నిలిపివేయాలని ఆదేశించింది. ఆగస్టు 20న జరగాల్సిన తదుపరి విచారణను సుప్రీంకోర్టు తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు వాయిదా వేయాలని సూచించింది. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన ధర్మాసనం.. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది.

కోర్టు కీలక వ్యాఖ్యలు..

విచారణ సందర్భంగా ధర్మాసనం కీలక ప్రశ్నలను సంధించింది. "ఏదైనా నేరం జరిగినప్పుడు దర్యాప్తు సంస్థలు చట్టప్రకారం ముందుకు వెళ్లవచ్చు. కానీ, సంబంధిత వ్యక్తికి (రాహుల్ గాంధీకి) కనీసం వివరణ ఇచ్చే అవకాశం కూడా ఇవ్వకుండా, సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా హైకోర్టు ఎలా ఆదేశాలు జారీ చేస్తుంది?" అని ధర్మాసనం ప్రశ్నించింది. అలాగే, ఈ కేసు విషయంలో దర్యాప్తు సంస్థలకు ఎందుకంత ఆసక్తి అని కూడా కోర్టు నిలదీసింది. ఇదిలా ఉంటే.. కర్ణాటకకు చెందిన విఘ్నేష్ శిశిర్ అనే వ్యక్తి.. రాహుల్ గాంధీ వద్ద ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని ఆరోపిస్తూ అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో అలహాబాద్ ధర్మాసనం సీబీఐ, ఈడీ దర్యాప్తునకు ఆదేశించింది. ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ రాహుల్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై తదుపరి విచారణ ఎప్పుడు ఉంటుందనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది.

# కోర్టు స్టేపై సర్కార్ సీరియస్

మొదటి పేజీ తరువాయి




సెప్టెంబర్ 9 వరకు వేచి చూడకుండా స్టేను తొలగించేందుకు తక్షణమే డివిజన్ బెంచ్‌ను ఆశ్రయిస్తున్నామని తెలిపారు. 2014లో గత ప్రభుత్వం పథకానికి సంబంధించి లోపభూయిష్టమైన జీవోలు ఇవ్వడం వల్లే ఈ చట్టపరమైన చిక్కులు తలెత్తాయని ఆరోపించారు. కోర్టులో కౌంటర్ ఫైల్ చేయడంలో ప్రభుత్వ న్యాయ విభాగాల లోపమా, అధికారుల జాప్యమా అనే దానిపై అంతర్గత విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

నిధులకు శాసనసభ ఆమోదం ఉంది..

కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు రాజ్యాంగంలోని ఆర్టికల్-162 కింద లభించిన కార్యనిర్వాహక అధికారాల ద్వారా అమలవుతున్నాయని, ఇవి డెలిగేటెడ్ లెజిస్లేషన్ కావని పొన్నం ప్రభాకర్ వివరించారు. నిధులకు శాసనసభ ఆమోదం ఉందని, ట్రెజరీ నిబంధనల ప్రకారమే నిధులు వెచ్చిస్తున్నందున ప్రజాధనంపై నియంత్రణ లేదనడం సరికాదన్నారు. వివాహానికి 18 ఏళ్లు నిండాలనే నిబంధనతో పాటు ఆర్డీవో, ఎంఆర్ఓ స్థాయిలలో పక్కా వెరిఫికేషన్ వ్యవస్థ ఉందన్నారు. ఆర్టికల్ 46 ఆశయాలకు అనుగుణంగా సామాజిక న్యాయం, బలహీన వర్గాల ఆర్థిక పరిపుష్టి కోసమే ఈ నిధులు వెచ్చిస్తున్నట్లు మంత్రి పొన్నం పేర్కొన్నారు.

ఇప్పటి వరకు రూ.16,375.87 కోట్ల ఖర్చు

రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పథకాల ప్రారంభం నుంచి ఇప్పటి వరకు రూ.16,375.87 కోట్ల ఖర్చుతో మొత్తం 16,78,347 మందికి ప్రయోజనం చేకూర్చినట్లు ప్రభుత్వం కోర్టుకు వెల్లడించిందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా రూ.2,734.81 కోట్లతో 2,73,164 మందికి, ఎస్టీ సంక్షేమం కింద రూ.1,801.48 కోట్లతో 1,79,939 మందికి, బీసీ సంక్షేమం ద్వారా రూ.7,803.05 కోట్లతో 7,79,401 మందికి, ఈబీసీ సంక్షేమం కింద రూ.831.70 కోట్లతో 83,074 మందికి, మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా రూ.3,204.83 కోట్లతో 3,62,769 మంది లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించినట్లు వివరించారు. పేద ఆడబిడ్డల పెళ్లి ఆర్థిక భారాన్ని తగ్గించే ఈ పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని, చట్టపరమైన అవరోధాలను దాటుకుని త్వరలోనే పథకాన్ని కొనసాగిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసానిచ్చారు.

# తెలంగాణ ఓటర్లకు ఎన్నికల సంఘం షాక్..!

మొదటి పేజీ తరువాయి

వీరిలో 9.22 లక్షల మంది చనిపోయినట్టుగా, 11.25 లక్షల మంది ఆబ్సెంట్, అన్‌ట్రాకబుల్, 45.18 లక్షల మంది శాశ్వతంగా షిఫ్ట్ అయినవారు, 6.70 లక్షల మందికి ఇప్పటికే మరొక చోట ఓట్లు ఉన్నాయని, ఇతరులు 1.02లక్షల ఉన్నారని ప్రకటించారు. వీరి వివరాలన్నింటిని సోమవారం పోలింగ్ స్టేషన్‌ల వారీగా ప్రచురిస్తారు. వీటితో పాటుగా రాష్ట్రంలో 2.64 కోట్ల మంది ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫారాలను అందించగా, వీరిలో 32 లక్షల మంది ఓట్లు మ్యాపింగ్ కాలేదని, 2002 లో తమకు కానీ, తమ తల్లిదండ్రులు, కుటుంబసభ్యుల ఓట్లు వివరాలను సమర్పించలేదు.

నేటి నుంచి నోటీసులు..

మ్యాపింగ్ కాని వారికి ఎన్నికల అధికారులు మంగళవారం నుంచి నోటీసులు జారీ చేస్తారు. వీరిలో కేంద్ర ఎన్నికల సంఘం సూచించిన 11 రకాల డాక్యుమెంట్లలో ఏదైనా ఒక డాక్యుమెంట్‌ను సమర్పిస్తే వారికి ఓటు కొనసాగుతుంది. లేకుంటే వారి ఓటును తొలగిస్తారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా 32 లక్షల మంది ఉండటంతో వీరికి నోటీసులు జారీ ప్రక్రియను ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు బీఎల్‌వోల ద్వారా నోటీసులు అందిస్తారు. వీరితో పాటుగా రాష్ట్రంలో 61 లక్షల ఓటర్ల పేర్లలో 2002 ఓటరు జాబితాకు 2025 ఓటరు జాబితాలో ఉన్న పేరులో తేడాలు ఉన్నాయని గుర్తించారు. ఇలా పేర్లలో 11 రకాల తప్పులు, తేడాలు ఉన్నాయని గుర్తించారు. ఇలా ఉన్న 61 లక్షల మంది ఓటర్లకు నోటీసులు జారీ చేస్తారు. వీరిందరికీ నోటీసులు జారీ చేస్తారు. నోటీసులు జారీ చేసిన వారం రోజుల్లో సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. వారు సమర్పించే డాక్యుమెంట్ల ఆధారంగా పరిశీలించి ఓటు కొనసాగించాలా లేదా నిర్ణయిస్తారు. ఒకే ఇంట్లో అన్నతమ్ముళ్లు, అక్క చెల్లెల్లు, అన్న చెల్లిలి వయస్సు మధ్య 9 నెలల కంటే తక్కువ వయస్సు ఉండటం, తండ్రికి, కొడుక్కి, తల్లికి కొడుక్కి మధ్య కనీసం వయస్సు గ్యాప్ ఉండటం, మరికొందరు తండ్రి లేదా తల్లి వయస్సుకు, పిల్లల వయస్సుకు తేడా కనీసం 15 సంవత్సరాలు ఉండాల్సి ఉండగా అంత కంటే తక్కువ వయస్సు గ్యాప్ పిల్లలు, తల్లిదండ్రులకు ఉందని గుర్తించారు. అదే సమయంలో కొందరు తల్లిదండ్రులు, పిల్లల వయస్సు గ్యాప్‌లో 50 సంవత్సరాలకు పైగా ఉందని గుర్తించారు. ఇదే తరహాలో తాత, నానమ్మ వయస్సుకు మనవడి వయస్సుకు 40 సంవత్సరాల కంటే తక్కువ గ్యాప్ ఉందని, గతంలో చేపట్టిన ఎస్ఐఆర్‌కు ఇప్పటి ఓటరు జాబితాలో వయస్సులో గ్యాప్ ఎక్కువగా ఉందని ఇలా రకరకాలుగా కారణాలతో అనామలిస్ జాబితాలో చేర్చారు. వయస్సు నమోదు చేసుకున్నప్పుడు ఏదైనా పొరపాటున ఇలా జరిగి ఉంటుందని, పుట్టిన తేదీ సర్టిఫికెట్ చూపిస్తే సరిపోతుందని చెబుతున్నారు. అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలో ఏకంగా 11లక్షలు ఇలా పేర్లు, వయస్సులో తేడాలు ఉన్నట్టుగా గుర్తించారు. ఆ తరువాత హైదరాబాద్, మేడ్చల్? జిల్లాలో 8లక్షలు చొప్పున, నిజామాబాద్ జిల్లాలో 5.10 లక్షలు నల్గొండ జిల్లాలో 4 లక్షలు మంది ఓటర్ల పేర్లలో తేడాలు ఉన్నాయి.

కేంద్ర ఎన్నికల సంఘం సూచించిన 11 డాక్యుమెంట్లు..

1) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు, పెన్షనర్స్‌కు జారీ చేసే గుర్తింపు కార్డులు

2) 1987 జూలై 1 కంటే ముందు కేంద్రం, పోస్టు ఆపీసులు, బ్యాంకులు, స్థానిక సంస్థలు, బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థలు, ఎల్?ఐసీలు జారీ చేసిన గుర్తింపు కార్డు

3) బర్త్ సర్టిఫికెట్

4) పాస్‌పోర్ట్

5) గుర్తింపు పొందిన యూనివర్సిటీలు, విద్యాశాఖలు జారీ చేసే ఎస్సెస్సీ, ఆపై సర్టిఫికెట్లు

6) రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే శాశ్వత గుర్తింపు పత్రం

7) ఫారెస్ట్? రైట్ సర్టిఫికెట్

8) బీసీ, ఎస్సీ, ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రం

9) నేషనల్ రిజిస్ట్రర్ ఆఫ్ సిటిజన్స్

10) ప్రభుత్వం జారీ చేసే ఫ్యామిలీ రిజిస్ట్రర్

11) ప్రభుత్వం జారీ చేసిన ప్రభుత్వ భూమి పత్రం, ఇంటి పత్రం

# ఈ-కేవైసీపై కీలక ప్రకటన




**న్యూస్ డెస్క్, 17 ఆగష్టు (బిఎన్ఎస్):** ఎల్పీజీ కనెక్షన్ వినియోగదారులకు ప్రభుత్వం ఊరటనిచ్చే వార్త అందించింది. ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేయడానికి నిర్దేశించిన గడువును ఆగస్టు 16 నుంచి ఆగస్టు 23 వరకు పొడిగించారు. సర్వర్ సమస్యల వల్ల లేదా సమయం లేక ఇప్పటివరకు ధృవీకరణ పూర్తి చేసుకోని వారికి ఇది నిజంగా శుభవార్త. అయితే ఈ గడువు పెంపు కొంత వెసులుబాటును ఇచ్చినప్పటికీ, క్షేత్రస్థాయి సాంకేతిక అవస్థల వల్ల పౌరుల ఇబ్బందులు పూర్తిస్థాయిలో తొలిగిపోలేదు.

గడువు పొడిగించినప్పటికీ సర్వర్ సమస్యలు వినియోగదారులను తీవ్రంగా వేధిస్తున్నాయి. ఒక్కసారిగా డిజిటల్ మౌలిక వసతులపై తీవ్ర ఒత్తిడి పడటంతో యాప్‌లు పనిచేయకపోవడం, సర్వర్లు నిలిచిపోవడం వంటివి జరుగుతున్నాయి. నిబంధనల ప్రకారం ఫేషియల్ లేదా వేలిముద్రల గుర్తింపు ప్రక్రియ కోసం అవసరమైన పత్రాలతో కేంద్రాలకు వెళ్తున్నప్పటికీ, ప్రక్రియ పూర్తవుతుందో లేదో తెలియక పౌరులు గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల డిజిటల్ సిస్టమ్స్ నిలిచిపోయినప్పుడు కేంద్రాల వద్ద సిబ్బంది ఉన్నా పని ముందుకు సాగడం లేదు.

# దమ్ముంటే అసెంబ్లీకి రండి

మొదటి పేజీ తరువాయి

మహిళలకు ఉన్నత విద్యావకాశాలు కల్పించేందుకు మహిళా యూనివర్సిటీని కూడా ఎన్టీఆరే ఏర్పాటు చేశారని గుర్తుచేశారు.

ఇక, తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తొలినాళ్లలో పాఠశాలలు లేని ప్రాంతాలపై తక్షణమే చర్యలు తీసుకున్నామని చంద్రబాబు తెలిపారు. ప్రతి కిలోమీటరుకు ఒక ప్రాథమిక పాఠశాల, ప్రతి మూడు కిలోమీటర్లకు ఒక అప్పర్ ప్రైమరీ పాఠశాల, ప్రతి మండలానికి ఒక జూనియర్ కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీ, ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశామని వివరించారు. విద్యా ప్రమాణాలను పెంచితేనే సమాజంలో, రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. 2019-24 మధ్య గత పాలకులు ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయకుండా విద్యారంగంలో సంస్కరణలు తీసుకొచ్చామని చెప్పుకున్నారని చంద్రబాబు విమర్శించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 14 డీఎస్సీలు నిర్వహించగా, అందులో టీడీపీ ప్రభుత్వ హయాంలోనే 11 డీఎస్సీల ద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టామని తెలిపారు. ఈ నియామకాల్లో ఇప్పటివరకు అవినీతి జరిగిందని ఒక్కరు కూడా ఫిర్యాదు చేయలేదని పేర్కొన్నారు.

విద్యార్థులను పాఠశాలలకు హాజరయ్యేలా ప్రోత్సహించేందుకు డ్రై రేషన్ కూడా అందించామని చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకాన్ని తొలిసారిగా టీడీపీ ప్రభుత్వమే ప్రవేశపెట్టిందని, అనంతరం దానిని ఇంటర్ విద్య వరకు విస్తరించామని తెలిపారు. మహిళలకు విద్యలో 33 శాతం రిజర్వేషన్ కల్పించేలా నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. ఇక, ఙూజ-2025 నియామక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. కేవలం 148 రోజుల్లోనే ఙూజ-2025 నియామకాలను పూర్తి చేశామని పేర్కొన్నారు. 2019-24 మధ్య ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని మరోసారి స్పష్టం చేశారు.

అసెంబ్లీ వేదికగా వైసీపీకి సవాల్

వైసీపీ నేతలపై కూడా చంద్రబాబు తీవ్రస్థాయిలో స్పందించారు. దమ్ముంటే వైసీపీ నేతలు అసెంబ్లీకి వచ్చి తమ ఆరోపణలకు సంబంధించిన సాక్ష్యాలు, ఆధారాలను సభలో బయటపెట్టాలని సవాల్ చేశారు. వైసీపీ వద్ద ఎలాంటి సాక్ష్యాలు, ఆధారాలు లేవని అన్నారు. అసెంబ్లీకి రాకుండా రోడ్లపై నిరసనలు చేస్తున్నారని, సభకు వస్తే తమ ఆరోపణలు బయటపడతాయనే భయంతోనే వైసీపీ నేతలు అసెంబ్లీకి రావడం లేదని విమర్శించారు. అవకతవకలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని చంద్రబాబు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయ నియామకాలను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విశ్వసనీయత లేని వ్యక్తి తమ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. విద్యారంగంలో నాణ్యతను పెంచడం, ఉపాధ్యాయ నియామకాలను పారదర్శకంగా చేపట్టడం, విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించడం ద్వారా రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు సీఎం నారా చంద్రబాబు నాయుడు.

# తెలంగాణ ఎంపీలపై సీరియస్ కేసులు

**న్యూస్ డెస్క్, 17 ఆగష్టు (బిఎన్ఎస్):** దేశవ్యాప్తంగా ప్రజాప్రతినిధులపై ఉన్న క్రిమినల్ కేసుల విచారణ తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యుల పై నమోదైన కేసుల వివరాలతో అమికస్ క్యూరీ సుప్రీంకోర్టుకు సమగ్ర నివేదికను సమర్పించింది. తాజాగా గణాంకాల ప్రకారం.. విచారణల ప్రక్రియ వేగవంతం చేయడంతో 2025 నాటికి 1,243 కేసుల విచారణ ముగిసింది. అయితే, అదే సమయంలో కొత్తగా 1,050 కేసులు నమోదయ్యాయని తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ప్రజాప్రతినిధులపై మొత్తం 4,192 కేసులు కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నట్లుగా నివేదికలో పేర్కొన్నారు. వాటిల్లో పదేళ్లకు పైగా ఎలాంటి తీర్పు తేలకుండా సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులు 519 వరకు ఉన్నాయని వెల్లడించారు.

తెలంగాణ ఎంపీలపై తీవ్ర నేరాల కేసులు..

ఇక తెలంగాణకు చెందిన ప్రజాప్రతినిధులపై కూడా భారీగా కేసులు నమోదైనట్లు అమికస్ క్యూరీ నివేదిక స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన లోక్‌సభ ఎంపీల్లో 14 మందిపై సీరియస్ కేసులు ఉన్నట్లు పేర్కొన్నారు. వీరిలోనే 12 మంది ఎంపీలపై అత్యంత తీవ్రమైన నేరారోపణలు అంటే.. హత్యాయత్నం, ఇతర తీవ్రమైన క్రిమినల్ కేసులు మోపబడినట్లుగా పేర్కొన్నారు. ప్రజాప్రతినిధుల కేసులపై రోజువారీ విచారణ జరిపి త్వరితగతిన తేల్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టును అమికస్ క్యూరీ కోరింది.

# 22-ఏ భూములపై బిగ్ రిలీఫ్

**న్యూస్ డెస్క్, 17 ఆగష్టు (బిఎన్ఎస్):** రాష్ట్రంలో నిషేధిత భూముల జాబితాలో ప్రైవేటు ఆస్తులు, భూములు చేరడం వాటి యజమానులను అయోమయానికి గురిచేస్తున్న వేళ 22 ఏ భూములపై ఉన్నతాధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. 22-ఏను భూతంగా చూపించి ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని, జాప్యం చేయకుండా ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. 22-ఏ లో భూమి ఉందనే ఒక్క కారణంతో ప్రజలను తిరస్కరించవద్దని అసలు ఆ భూమి నిషేధిత జాబితాలోకి ఎందుకు వచ్చిందో పరిశీలించాలని, సంబంధింత రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. నిషేధిత భూముల అంశంపై రాష్ట్ర సచివాలయంలో రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, సబ్ రిజిస్ట్రార్లు, ఆర్డీవోలతో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు.

త్వరలో టోల్ ఫ్రీ నంబర్:

నిజమైన భూ హక్కుదారులకు న్యాయం చేస్తూనే ప్రభుత్వ భూములు కాపాడాలని ఈ సందర్భంగా ఆదేశించారు. ప్రజల నుంచి వస్తున్న దరఖాస్తులపై ఈ సందర్భంగా మంత్రి ఆరా తీశారు. ప్రజల నుంచి ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామని చెప్పారు.

న్యూస్ డెస్క్, 17 ఆగష్టు (బిఎన్ఎస్): రాష్ట్రంలో నిషేధిత భూముల జాబితాలో ప్రైవేటు ఆస్తులు, భూములు చేరడం వాటి యజమానులను అయోమయానికి గురిచేస్తున్న వేళ 22 ఏ భూములపై ఉన్నతాధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. 22-ఏను భూతంగా చూపించి ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని, జాప్యం చేయకుండా ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. 22-ఏ లో భూమి ఉందనే ఒక్క కారణంతో ప్రజలను తిరస్కరించవద్దని అసలు ఆ భూమి నిషేధిత జాబితాలోకి ఎందుకు వచ్చిందో పరిశీలించాలని, సంబంధింత రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. నిషేధిత భూముల అంశంపై ఇవాళ రాష్ట్ర సచివాలయంలో రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, సబ్ రిజిస్ట్రార్లు, ఆర్డీవోలతో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు.

త్వరలో టోల్ ఫ్రీ నంబర్:

నిజమైన భూ హక్కుదారులకు న్యాయం చేస్తూనే ప్రభుత్వ భూములు కాపాడాలని ఈ సందర్భంగా ఆదేశించారు. ప్రజల నుంచి వస్తున్న దరఖాస్తులపై ఈ సందర్భంగా మంత్రి ఆరా తీశారు. ప్రజల నుంచి ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామని చెప్పారు.

# బీజేపీలో బిగ్ చేంజ్..స్మృతికి కీలక బాధ్యతలు

మొదటి పేజీ తరువాయి

ఆప్ నుంచి ఇటీవలే పార్టీలో చేరిన సందీప్ పాఠక్‌కు జాతీయ కార్యదర్శిగా నియమించారు. సీనియర్ నేత సంబిత్ పాత్రాకు ఈశాన్య ప్రాంతాల కో-ఆర్డినేటర్‌గా బాధ్యతలు కట్టబెట్టారు.

13 మంది జాతీయ ఉపాధ్యక్షులలో ఆరుగురు మహిళలు ఉండటం, పార్టీ కీలక పదవులలో వారికి మరింత ప్రాతినిధ్యం కల్పించాలనే ప్రయత్నాన్ని సూచిస్తోంది. ముస్లిం వర్గానికి చెందిన ఇద్దరితో పాటు నలుగురు మహిళా కార్యదర్శులు, ఒక మహిళా ప్రధాన కార్యదర్శి కూడా ఉన్నారు. కేరళ, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఈశాన్య రాష్ట్రాలకు చెందిన నేతలకు ముఖ్య కార్యదర్శి, ఉపాధ్యక్ష పదవులు లభించాయి.

ఉపాధ్యక్షులుగా తీరథ్ సింగ్ రావత్ (ఉత్తరాఖండ్), రామ్‌మాధవ్ (ఢిల్లీ), వైజయంత్ జే పాండే (ఒడిశా), పురందేశ్వరి (ఆంధ్రప్రదేశ్), రేఖా వర్మ (ఉత్తర్ ప్రదేశ్0, సర్దార్ సింగ్ బాదల్ (పంజాబ్), వర్షాబెన్ నరేంద్రభాయ్ దోషి (గుజరాత్), డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ (మహారాష్ట్ర), లాల్ సింగ్ ఆర్య (మధ్యప్రదేశ్), ఎం నాగరాజ్ (కర్ణాటక), తారిక్ మన్సూర్ (ఉత్తర్ ప్రదేశ్), మధుచందా కర్ (పశ్చిమ్ బెంగాల్).

జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత)గా ఉన్న బీఎల్ సంతోష్‌ను కొనసాగించారు. ముంబయికి చెందిన శివ్ ప్రకాష్, చండీగఢ్‌కు చెందిన సౌదాన్ సింగ్ సంయుక్త ప్రధాన కార్యదర్శులుగా నియమితులయ్యారు. మీడియా కోఆర్డినేటర్‌గా అనిల్ బలూని, ఆశిష్ ఉషా అగర్వాల్, ప్రదీప్ భండారి, సిద్ధార్థ్ యాదవ్ సంయుక్త కోఆర్డినేటర్లుగా నియమించారు. దీపక్ మస్కేను సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా, ప్రీతి గాంధీ, శివానంద్ ద్వివేది, అలోక్ భట్, అరుణ్ యాదవ్ సంయుక్త కోఆర్డినేటర్లుగా నియమితులయ్యారు. వచ్చే ఏడాది ఉత్తర్ ప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పార్టీలో బీజేపీ సమూల మార్పులు చేపట్టింది.

# స్వాతంత్ర్య దినోత్సవ అవార్డు అందుకున్న నరసింహ మలికార్జున యాదవ్

- నెల్లూరు జిల్లా వ్యాప్తంగా వెల్లివిరిసిన ఆనందం
- నెల్లూరు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అంబరాన్ని అంటిన సంబరాలు
- మల్లికార్జున యాదవ్ కు అభినందనలు వెల్లువ
- పోలీస్ పేరేడ్ గ్రౌండ్ లో మంత్రి నారాయణ,కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ అజిత వెజెండ్ల చేతుల మీదగా అవార్డు అందుకున్న మలికార్జున యాదవ్



నెల్లూరు జిల్లా నెల్లూరు కలెక్టరేట్(బిఎన్ఎస్):- నెల్లూరు జిల్లాలో అందరికి సూపరిచితులు ఏసీఎస్ ఆర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల సెక్యూరిటీ సూపర్ వైజర్ గా విధులు నిర్వహిస్తున్న నరసింహ మల్లికార్జున యాదవ్ విధినిర్వహణలో విశిష్ట సేవలు అందించినందుకు 2026 స్వాతంత్ర్య దినోత్సవ అవార్డును అందుకున్నారు.కళాశాలలో విద్యార్థుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ,కళాశాల భద్రత నిర్వహణలో అంకితభావంతో పని చేసినందుకు ఆయన సేవలను గుర్తించి ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం రోజున అవార్డు అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి నారాయణ, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల,ఎస్పీ అజిత వెజెండ్ల చేతుల మీద ఆయన అవార్డును అందకున్నారు.ఈ సందర్భంగా సహచరులు, విద్యార్థులు,కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

# ఏం కొనేటట్టు లేదు... ఏం తినేటట్టు లేదు



- **ఉప్పు, పప్పు ధరలు ఉరకలు వేస్తున్నాయి...**

కొత్తపేట (బిఎన్ఎస్ )ఆగస్టు 17: వంటింటిపై ధరల భారం.. బియ్యం, పప్పులు, నూనెలతో సామాన్యుడి సతమతం నిత్యావసర వస్తువుల ధరలు క్రమంగా పెరుగుతుండటంతో సామాన్యుడి కుటుంబ బడ్జెట్ భారంగా మారుతోంది. బియ్యం, పప్పులు, వంట నూనెలు వంటి ప్రతిరోజూ అవసరమయ్యే వస్తువుల ధరలు పెరగడంతో నెలవారీ ఆదాయంలో ఎక్కువ భాగం ఆహార అవసరాలకే ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇప్పటికే కూరగాయలు, పాలు, ఇతర నిత్యావసరాల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఇప్పుడు బియ్యం, పప్పులు, నూనెల ధరలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి.

బియ్యం ధరలు రకాన్ని బట్టి కిలోకు రూ.5 నుంచి రూ.12 వరకు పెరిగినట్లు మార్కెట్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఒక కుటుంబం నెలకు 25 కిలోల బియ్యం కొనుగోలు చేస్తే ధర పెరుగుదల కారణంగా నెలకు అదనంగా వందల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇక పెళ్లిళ్లు, శుభకార్యాలు, ఇతర సామూహిక కార్యక్రమాల్లో పెద్ద మొత్తంలో బియ్యం అవసరం కావడంతో నిర్వాహకులపై కూడా అదనపు భారం పడుతోంది. ఇదే సమయంలో కందిపప్పు, మినపప్పు, పెసరపప్పు, శనగపప్పు వంటి పప్పుల ధరలు కూడా వినియోగదారులను ఇబ్బంది పెడుతున్నాయి. పప్పులు సాధారణ కుటుంబాల ఆహారంలో ముఖ్యమైన భాగం. ధరలు పెరగడంతో కొందరు వాటి వినియోగాన్ని తగ్గించుకోవాల్సి వస్తోంది. ఇది కుటుంబాల ఆహార నాణ్యతపైనా ప్రభావం చూపే పరిస్థితికి దారితీస్తోంది.

వంట నూనెల పరిస్థితి కూడా భిన్నంగా లేదు. నూనె ధర పెరిగితే ఇంటి వంట ఖర్చుతో పాటు హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, చిరు ఆహార వ్యాపారాల ఖర్చులు కూడా పెరుగుతాయి. చివరకు ఆ భారం కూడా వినియోగదారుడిపైనే పడుతుంది. ఒక వస్తువు ధర పెరిగిన ప్రభావం మరో వస్తువు ధరపై పడుతూ మొత్తం మార్కెట్‌లో ధరల ఒత్తిడి పెరుగుతోంది.

**యుద్ధం పేరు చెప్పి ధరలు పెంచుతున్నారా?**

అంతర్జాతీయంగా యుద్ధాలు, ఇంధన ధరలు, రవాణా ఖర్చులు, దిగుమతుల పరిస్థితులు వంటి అంశాలు కొన్ని వస్తువుల ధరలను ప్రభావితం చేయడం సహజమే. అయితే ప్రతి ధర పెరుగుదలకు యుద్ధాన్ని కారణంగా చూపించడం ఎంతవరకు సమంజసం? అనే ప్రశ్న ఇప్పుడు ప్రజల్లో వ్యక్తమవుతోంది.

అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక వస్తువు ధర కొంత మేర పెరిగితే, స్థానిక మార్కెట్‌లో మాత్రం దాని ధర అనేక రెట్లు పెరగడానికి కారణం ఏమిటో స్పష్టంగా తెలియాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా పాత నిల్వలను తక్కువ ధరకు కొనుగోలు చేసిన వ్యాపారులు కూడా కొత్త ధరల పేరుతో అధిక ధరలకు విక్రయిస్తున్నారా? అనే అనుమానాలు వినియోగదారుల్లో ఉన్నాయి.

యుద్ధం ధరల పెరుగుదలకు ఒక కారణం కావచ్చు.. కానీ అది వ్యాపారులకు ఇష్టానుసారంగా ధరలు పెంచుకునే అవకాశం కాకూడదు.

ధరలు పెరగడానికి నిజమైన కారణం ఉత్పత్తి తగ్గుదలనా? సరఫరా లోపమా? రవాణా ఖర్చులా? అంతర్జాతీయ మార్కెట్ ప్రభావమా? లేక మధ్యవర్తులు, హోల్‌సేల్, రిటైల్ వ్యాపారుల అధిక లాభాలా? అన్నది అధికారులు తేల్చాల్సిన అవసరం ఉంది.

**రైతుకు గిట్టుబాటు ధర.. వినియోగదారుడికి అందుబాటు ధర**

ధరల నియంత్రణ పేరుతో రైతుకు నష్టం కలగకూడదు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించాలి. అదే సమయంలో రైతు వద్ద నుంచి వినియోగదారుడి వరకు సరుకు చేరే క్రమంలో అనవసరమైన ధర పెరుగుదల ఉండకూడదు.

రైతు వద్ద ఎంతకు కొనుగోలు చేస్తున్నారు? మిల్లింగ్, రవాణా, నిల్వ ఖర్చులు ఎంత? హోల్‌సేల్ ధర ఎంత? రిటైల్ ధర ఎంత? వ్యాపారి పొందుతున్న లాభం ఎంత? అనే అంశాలపై పారదర్శకత ఉంటే ధరల పెరుగుదల వెనుక ఉన్న అసలు కారణాలను గుర్తించడం సులభమవుతుంది.

**మార్కెట్‌పై ప్రభుత్వ నిఘా అవసరం**

నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షించాలి. కేవలం ధరలు పెరిగాయని గుర్తించడం కాకుండా, ఎందుకు పెరిగాయో తెలుసుకోవాలి.

అక్రమ నిల్వలు, కృత్రిమ కొరత, అధిక ధరలకు విక్రయించడం, సరఫరాను కావాలనే తగ్గించడం వంటి అంశాలపై అధికారులు తనిఖీలు నిర్వహించాలి. ముఖ్యంగా పండుగలు, శుభకార్యాల సీజన్, అంతర్జాతీయ పరిణామాల సమయంలో ధరల పెరుగుదలపై ప్రత్యేక నిఘా అవసరం.

సామాన్యుడి వంటింట్లో ప్రతిరోజూ ఉపయోగించే బియ్యం, పప్పు, నూనె ధరలు పెరిగితే దాని ప్రభావం నేరుగా కుటుంబ జీవనంపై పడుతుంది. జీతాలు పెరగకపోయినా ఖర్చులు పెరుగుతున్న పరిస్థితి కుటుంబాల ఆర్థిక స్థితిని మరింత ఒత్తిడికి గురిచేస్తోంది.

అందుకే నిత్యావసర ధరల విషయంలో ప్రభుత్వం, వ్యాపార వర్గాలు, వినియోగదారులు---మూడు వర్గాల ప్రయోజనాలను సమతుల్యం చేయాల్సిన అవసరం ఉంది.

రైతుకు న్యాయమైన ధర రావాలి.. వ్యాపారికి న్యాయమైన లాభం రావాలి.. కానీ ధరల పెరుగుదల పేరుతో చివరకు సామాన్యుడి వంటింటిపైనే మొత్తం భారం పడకూడదు.

"యుద్ధం ప్రభావం ఎంత? మార్కెట్ ప్రభావం ఎంత? వ్యాపారి లాభం ఎంత?"---ఈ లెక్కలు స్పష్టంగా తేలితేనే నిత్యావసర ధరలపై ప్రజల్లో నమ్మకం ఏర్పడుతుంది.

# గురు శిష్య బంధం... పవిత్ర చిహ్నాం ఈ అంగులీకం.!!



బిఎన్ఎస్ న్యూస్ కడపజిల్లా ఆగస్టు 17:

కడప నేల ఆధ్యాత్మిక సువాసనలతో వికసించిన కాలమది. కందిమల్లయపల్లె ఆశ్రమం దివ్య తేజస్సుతో ప్రకాశిస్తుండేది. శ్రీశ్రీశ్రీ మద్విరాట్ వీరపోతులూరి బ్రహ్మంగారు తన కాలజ్ఞాన బోధనలతో సమాజానికి సత్యమార్గాన్ని చూపుతున్న రోజులవి. ఆయన ప్రియ శిష్యుడైన సిద్దయ్య స్వామి గురువు పట్ల అచంచలమైన భక్తి, నిష్కల్మషమైన హృదయంతో సేవ చేస్తుండేవాడు. ఒకానొక శుభ ముహూర్తాన బ్రహ్మంగారు తన నిష్ఠాగరిష్ఠుడైన శిష్యుడి ఆత్మజ్ఞానాన్ని, భక్తితత్వాన్ని గుర్తించి అతనికి దివ్యమైన గురుప్రసాదాన్ని అందించాలనుకున్నారు. తన శిఖాముఖి ముద్రికను, అంగులీకం తీసి సిద్దయ్య స్వామికి తొడిగారు. ఆ అంగులీకం కేవలం ఒక ఆభరణం మాత్రమే కాదు, అది గురుశిష్యుల అనుబంధానికి సజీవ సాక్ష్యం, పరమాత్మ జ్ఞానానికి ప్రతీక. సిద్ధయ్యా, ఈ ముద్రిక నీలో ఆధ్యాత్మిక తేజస్సును, ధర్మమార్గాన్ని నిరంతరం రక్షిస్తుంది అని బ్రహ్మంగారు ఆశీర్వదించారు.

గురువు చేతుల మీదుగా పొందిన ఆదివ్య అంగులీకాన్ని సిద్దయ్య స్వామి తన ప్రాణసమానంగా భావించి, గురునామాన్ని జపిస్తూ ధర్మప్రచారంలో తరించారు. యుగాలు మారినా, ఈ పవిత్ర అంగులీకం శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి, సిద్దయ్య స్వామిల మధ్య ఉన్న మహోన్నత భక్తికి, గురుశిష్య సంబంధానికి పవిత్ర చిహ్నంగా చరిత్రలో నిలిచిపోయింది.

**ఆధ్యాత్మిక వైభవాన్ని నిపుణుల బృందంతో వీక్షించిన వేళ**

యుగాలు మారినా చెరిగిపోని ఆ పవిత్ర గురుశిష్యుల సజీవ సాక్ష్యాలను ప్రత్యక్షంగా వీక్షించే మహత్తర భాగ్యం ఇటీవల మాకు కలిగింది. సీనియర్ జర్నలిస్ట్, భౌతిక శాస్త్ర అధ్యాపకుడు, స్టూడెంట్స్ కెరీర్ మెంటార్ బొమ్మిశెట్టి మోహన్, సీనియర్ ఐఐటి అడ్వాన్స్ భౌతిక శాస్త్ర బోధకులు శ్రీకాంత్, సీనియర్ జంతు శాస్త్ర బోధకులు మురళీధర్, భౌతికశాస్త్ర మెయిన్స్ సీనియర్ ఫ్యాకల్టీ గోపీనాథ్ తదితరులతో కలిసి బ్రహ్మంగారి మఠం, సిద్దయ్య గారి మఠం సందర్శించాం. కడప పట్టణం నుంచి బ్రహ్మంగారిమఠం సుమారు 60 కిలోమీటర్ల దూరంలో ఉండగా, అక్కడ నుంచి సిద్దయ్య గారి మఠం మరో పది కిలోమీటర్ల దూరంలో ఉంది. సిద్దయ్యగారి మఠంలో ఇప్పటికీ ఆయన తొమ్మిదవ తరం వారసులు నివసిస్తున్నారు. బ్రహ్మంగారు వెలిగించిన జ్ఞాన జ్యోతి అక్కడ ఇప్పటికీ నిరంతరాయంగా వెలుగుతూనే ఉండడం విశేషం. అంతేకాక ఆనాటి 12 కాలజ్ఞాన ప్రతులు, బ్రహ్మంగారు ఇచ్చిన పవిత్ర అంగులీకం తదితర వస్తువులు నాటి దివ్యమైన ఆధ్యాత్మిక వైభవానికి సజీవ గుర్తులుగా నేటికీ సురక్షితంగా ఉన్నాయి.

కాలం ఎంత వేగంగా మారినా ఈ క్షేత్రాలక్కడ భద్రంగా ఉన్న ఆనవాళ్లు వీరబ్రహ్మేంద్రస్వామి సిద్ధయ్యల మహోన్నత భక్తికి, పవిత్ర గురుశిష్య సంబంధానికి శతాబ్దాలుగా యుగయుగాల సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. అంటూ రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ తెలిపారు.

# 87 ఏళ్ల నాటి "జమ్మలమడుగు క్యాంబెల్ హాస్పిటల్ " అప్పటి అరుదైన చిత్రాలు.!!

**క్యాంబెల్ హాస్పిటల్ మెడికల్ సూపర్డెంట్ ఆగస్టిన్ రాజు.**






బిఎన్ఎస్ న్యూస్ కడపజిల్లా ఆగస్టు 16: కడపజిల్లా.. జమ్మలమడుగు గడ్డమీద నాటి బ్రిటిష్ కాలం నుండి అంటే దాదాపు వంద సంవత్సరాల క్రింద క్యాంబెల్ హాస్పిటల్ లో పల్లె ప్రజా వైద్య సేవకై అప్పటి హాస్పిటల్ యాజమాన్యం ఏర్పాటు చేయబడిన " ఎలన్ మెమోరియల్ బ్లూ వాన్" జమ్మలమడుగు నియోజకవర్గంలోని ప్రాంత పల్లెలన్నిటినీ చుట్టి రమా రమి 40 సంవత్సరాలు తన సేవలను అందించిన అరుదైన చిత్రాలను ప్రస్తుత క్యాంబెల్ మెడికల్ సూపర్డెంట్ ఆగస్టిన్ రాజు సోషల్ మీడియా నందు పోస్ట్ చేశారు. అప్పటి డాక్టర్ అజరయ్య తండ్రి డోర్నకల్ లో బిషప్ వేదనాయకం అజరయ్య అంటూ గాంధీ గారితో కలసి స్వాతంత్ర్య పోరాటం చేసిన సమకాలికుడు అని అగస్టిన్ రాజు తెలిపారు. మరి ఆయన కుమారుడు ఇంత దూరం వచ్చి క్యాంబెల్ హాస్పటల్ నందు తన సేవలు అందించడం నిజంగా ఒక అరుదైన గౌరవం అన్నారు. అలనాటి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అజరయ్య "ఎలన్ మెమోరియల్ బ్లూ వాన్" నుండి దిగుతున్న 1939 నందలి అరుదైన చిత్రం నేటికీ సజీవ సాక్ష్యంగా చూపెడుతున్నాయి అన్నారు. డాక్టర్ మెడికల్ సూపర్డెంట్ అజరయ్య వ్యాన్ నుండి దిగుతున్న సమయంలో అప్పటి హాస్పిటల్ పేషెంట్లు డాక్టర్ అజరయ్య గారికి అభివాదం చేస్తున్న చిత్రాలు కూడా అరుదైనవి అన్నారు.

స్వాతంత్ర్య ఉద్యమానికి అలనాటి క్యాంబెల్ హాస్పిటల్ తొలి తెలుగు మెడికల్ సూపరింటెండెంట్ గారైన డాక్టర్ అజరయ్య గారికి సంబంధం ఉంది అంటూ 80 సంవత్సరాల స్వాతంత్ర పర్వదినాన్ని గుర్తుతెచ్చుకొని అలనాటి క్యాంబెల్ హాస్పిటల్ లో జరిగిన అరుదైన చిత్రాలను పోస్ట్ చేస్తున్నందుకు ప్రస్తుత మెడికల్ సూపర్డెంట్ ఆయన నాకు గర్వకారణంగా ఉంది అంటూ మెడికల్ సూపర్డెంట్ ఆగస్టిన్ రాజు తెలిపారు.

# కళ్యాణ లక్ష్మీ పథకం కొనసాగించాలి

**: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**



నల్లగొండ (బిఎన్ఎస్): పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా ఉండే కల్యాణలక్ష్మి పథకం రద్దుకు కాంగ్రెస్ సర్కార్ కుట్ర చేస్తోందని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు.. కల్యాణ లక్ష్మి, శాదిముబారక్ పథకాల కింద 9 నెలలుగా ప్రభుత్వం వెరిఫికేషన్ పేరుతో లబ్ధిదారులకు చెల్లింపులు నిలిపివేసిందని, పైగా హైకోర్టులో కౌంటర్ దాఖలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందనీ అన్నారు.. కల్యాణలక్ష్మి పథకం కొనసాగించాలని కోరుతూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే లు కంచర్ల భూపాల్ రెడ్డి, నోముల భగత్ ఆధ్వర్యంలో వందలాది మంది కార్యకర్తలు కలెక్టరేట్ వద్దకు చేరుకున్నారు.. దీంతో బి ఆర్ ఎస్ కార్యకర్తలు పోలీసులకు మధ్య కొంతసేపు వాగ్వాదం అనంతరం ముఖ్య నాయకులు కలెక్టరేట్ లోకి వెళ్లి జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ కు మెమోరాండం సమర్పించారు.. ఇదే ఏ సమయంలో కలెక్టరేట్ చేరుకున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ... 13 లక్షల మంది పేద కుటుంబాలకు అండగా నిలిచిన పథకాన్ని కొనసాగించాల్సిందే నని, డిమాండ్ చేస్తూ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌ను సమర్థిస్తూ ప్రభుత్వం వెంటనే కౌంటర్ దాఖలు చేయాలనీ అన్నారు..

# జిల్లాలో మండల స్థాయి ప్రజావాణి ప్రారంభం..

- **సమస్యల పరిష్కారంలో ప్రజలకు నమ్మకం కలిగేలా పనిచేయాలి- జిల్లా కలెక్టర్**



నల్లగొండ (బిఎన్ఎస్): ఇక నుంచి తమ సమస్యల పరిష్కారం కోసం అత్యవసర మైతే తప్ప డివిజన్, జిల్లా ప్రజావంజకి రానక్కరలేదని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ తెలిపారు.. ప్రజల సౌకర్యార్థమై ప్రభుత్వం మండల స్థాయి ప్రజావాణి ని ప్రారంభించినందున బాదితులు ముందుగా అక్కడకు వెళ్లాలని అక్కడ పరిష్కారం కాని వాటికిమాత్రమే జిల్లా ప్రజావానికి రావాలని అన్నారు.. నల్లగొండ జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణిలో బాధితుల నుంచి అర్జీలు స్వీకరించిన అనే కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వాటిని వేగంగా పరిష్కరించాలని అన్నారు... మండల స్థాయి ప్రజావాణి నీ ట్యాబ్ లింక్ ద్వారా పరిశీలించిన కలెక్టర్ ఆర్డీవోలు, తహసీల్దార్లతో మాట్లాడి మండల స్థాయిలో వచ్చిన దరఖాస్తులకు ఆమండల స్థాయిలోనే సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకాన్ని ప్రజల్లో కల్పించాలని తెలిపారు..

# రాపూరు పట్టణంలో ఘనంగా "ఇంటింటికి టీడీపీ" కార్యక్రమం

**రెండేళ్ల కూటమి సంక్షేమ పాలనపై కరపత్రాల పంపిణీ చేసిన - చెన్ను అశోక్ రెడ్డి**



నెల్లూరు జిల్లా రాపూరు (బిఎన్ఎస్):- రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ల సంక్షేమ పాలన పూర్తయిన సందర్భంగా, వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు ఆదివారం రాపూరు పట్టణంలోని "ఇంటింటికి టీడీపీ" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.రాపూరు మండల టీడీపీ అధ్యక్షుడు చెన్ను అశోక్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి గత రెండేళ్ల కాలంలో ప్రభుత్వం అమలు చేసిన పలు సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.ఎన్నికల హామీల్లో భాగంగా ప్రకటించిన "సూపర్ సిక్స్" సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాలను నాయకులు ప్రజలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల టీడీపీ అధ్యక్షుడు చెన్ను అశోక్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. "కూటమి ప్రభుత్వం పేదరిక నిర్మూలన, ప్రజా సంక్షేమమే పరమావధిగా పాలన సాగిస్తోంది. 'సూపర్ సిక్స్' పథకాల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక చేయూత అందుతోంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాబోయే రోజుల్లో రాపూరు మండలాన్ని అన్ని రంగాల్లోనూ మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాం" అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో దందోలు వెంకటేశ్వర్ రెడ్డి, షేక్ ముక్తార్, నల్లవడ్ల వెంకటరమణారెడ్డి, ఎంఎంటీ మధురెడ్డి, చెన్ను పెంచల్ రెడ్డి, మల్లెపాటి వెంకటరమణారెడ్డి, సమయం ప్రసాద్, తూమాయి చంద్రమోహన్ తో పాటు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు సమీపంలో ఆర్టీసీ బస్సు-లారీ ఢీ.. 20 మందికి గాయాలు




మల్యాల, బిఎన్ఎస్: జగిత్యాల జిల్లా కొండగట్టు సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. జగిత్యాల-కరీంనగర్ జాతీయ రహదారిపై బల్వంతపూర్ అడ్డరోడ్డు వద్ద సోమవారం సాయంత్రం ఆర్టీసీ బస్సు, లారీ ఢీకొన్నాయి. ఈ ఘటనలో 20 మందికిపైగా ప్రయాణికులు గాయపడ్డారు. కరీంనగర్-1 డిపోకు చెందిన బస్సు సుమారు 60 మందికిపైగా ప్రయాణికులతో జగిత్యాల వైపునకు వెళ్తుండగా ప్రమాదం జరిగింది. ప్రమాదంతో డ్రైవర్ మురళి బస్సు క్యాబిన్‌లో చిక్కుకున్నారు. ఆయనతోపాటు క్షతగాత్రులను స్థానికులు జగిత్యాల ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనతో రోడ్డుకు ఇరువైపులా కిలోమీటరు మేర ట్రాఫిక్‌జామ్ అయింది. మల్యాల సీఐ రాజ్‌కుమార్ ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించే చర్యలు చేపట్టారు



# సినిమా న్యూస్






# ‘వృషకర్మ’ రిలీజ్‌పై క్లారిటీ

అక్కినేని నాగచైతన్య, ‘విరూపాక్ష’ ఫేమ్ కార్తీక్ దండు కంబినేషన్‌లో రాబోతున్న మైథలాజికల్ మిస్టరీ థ్రిల్లర్ ‘వృషకర్మ’. మీనాక్షి చౌదరి హీరోయిన్. కార్తీక్ దండు మార్క్ సస్పెన్స్ ఎలిమెంట్స్, మిస్టికల్ థ్రిల్లర్ కాన్సెప్ట్ ఈ సినిమాపై అంచనాలను భారీగా పెంచేస్తున్నాయి. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ మూవీ రిలీజ్‌కు సంబంధించి గత కొద్ది రోజులుగా నెట్టింట పుకార్లు షికార్లు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాను డిసెంబర్‌లో విడుదల చేయాలని మేకర్స్ ప్ల?న్ చేస్తున్నట్లు ఇప్పటికే పలు వార్తలు రాగా.. తాజాగా వీటిపై క్లారిటీ ఇచ్చాడు దర్శకుడు కార్తీక్ దండు. తాజాగా ఓ ఊరిలో సందడి చేసిన ఆయన.. అక్కడ ఫ్యాన్స్‌తో మాట్లాడారు. ‘ఈ సినిమా కోసం మీరు పడే కష్టం మాకు తెలుస్తుంది.. మన సినిమా కోసం ఎవరైనా కావాలంటే చెప్పండి మన ఫ్యాన్స్ కూడా వచ్చేస్తాము’ అంటూ ఓ పెద్దాయన అనగా.. దర్శకుడు కార్తీక్ మాట్లాడుతూ.. ‘నా శాయశక్తులా ప్రయత్నించి కచ్చితంగా దసరాకు సినిమాను మీ ముందుకు తీసుకొచ్చేందుకు ట్రై చేస్తాను. ముఖ్యంగా మన సినిమాలో గ్రాఫిక్స్ ఉన్నాయి. గ్రాఫిక్స్ మంచిగా వస్తేనే సినిమా మంచిగా ఉంటుంది. సినిమాలో GFX ఎక్కువ పెట్టుకుంటే రిలీజ్ డేట్ ఎవరిచేతుల్లో ఉండదు.. అవి కరెక్ట్‌గా వస్తే ఫ్రాడ్ ఫిలిమ్ అంటారు.. లేదంటే పూర్ క్వాలిటీ అంటారు. అందుకే గ్రాఫిక్స్ మొత్తం బాగా వస్తే 90% దరసాకే తీసుకొస్తాం’ అని చెప్పుకొచ్చాడు.

# సైలెంట్‌గా సూపర్ హిట్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కిన నాన్‌స్టాప్ ఎంటర్‌టైనర్ ‘కొరియన్ కనకరాజు’ బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం విడుదలైన మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో థియేటర్లలో దూసుకుపోతోంది. 12 కోట్ల బ్రేక్ ఈవెన్ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఈ చిత్రం, కేవలం 10 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా 50.30 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసి ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరిచింది.

ప్రొడ్యూసర్ల నుంచి డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు మరియు క్యాంటీన్ ఓనర్ల వరకు ప్రతి ఒక్కరికీ కనకవర్షం కురిపిస్తూ టేబుల్ ప్రాఫిట్స్ అందించింది. వరుస సినిమాల తర్వాత వరుణ్ తేజ్‌కు ఇది కెరీర్ బెస్ట్ కమ్‌బ్యాక్ మూవీగా నిలిచింది. ఆయన టైమింగ్, కామెడీ యాంగిల్‌కు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. దర్శకుడు మేర్లపాక గాంధీ మార్క్ కామెడీ, ఎస్. తమన్ అదిరిపోయే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లడంతో నిర్మాణ సంస్థలకు ఈ విజయం సరికొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది.





# ‘వారణాసి’కి మరో దర్శకుడు



సంచలన విజయాలతో బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న టాలీవుడ్ దర్శక ధీరుడు రాజమౌళి నుంచి వస్తోన్న మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ‘వారణాసి’. సూపర్ స్టార్ మహేశ్ బాబు హీరోగా నటిస్తున్న ఈ చిత్రాన్ని గ్లోబల్ స్థాయిలో విడుదల చేసేందుక ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా.. భారీ యాక్షన్ ఎపిసోడ్లను చిత్రీకరిస్తున్నారు. దీంతో ఈ సినిమాకు సంబంధించి నిత్యం ఏదో ఒక వార్త నెట్టింట వైరల్ అవుతూనే ఉంది. ఈ క్రమంలోనే తాజాగా మరో ఇంట్రెస్టింగ్ బజ్ వినిపిస్తుంది. ‘వారణాసి’ మేకింగ్‌ను తెరకెక్కించేందుకు జార్జియన్ దర్శకుడు గోగితా చిక్వాడ్జే రంగంలోకి దిగినట్లు సమాచారం. నటీనటుల వర్క్‌షాప్స్, ప్రీ-ప్రొడక్షన్, షూటింగ్ వెనుక జరిగే ప్రతీ ఆసక్తికర విషయాన్ని ఆయన డాక్యుమెంటరీగా రూపొందిస్తున్నారట. ‘బాహుబలి’, ‘ఆర్ఆర్ఆర్’ మేకింగ్‌లకు మించి ఈ డాక్యుమెంటరీని భారీగా ప్లాన్ చేస్తున్నారనే వార్త ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా వైరల్ అవుతున్నది. కాగా.. ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా కనిపించనున్నాడు. ప్రముఖ నిర్మాత కేఎల్ నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా.. ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

# బన్నీ డబుల్ ధమాకా




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్న విషయం తెలిసిందే. ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నిర్మించనున్నారు. ఇప్పటికే ‘ఏఏ23’ అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వెలువడింది. ప్రస్తుతం అల్లు అర్జున్, అట్లీ దర్శకత్వంలో ‘రాకా’ అనే చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. ఈ మూవీ అత్యంత భారీ గ్రాఫిక్స్‌తో తెరకెక్కుతోంది. అయితే ఈ సినిమా విడుదలైన తర్వాతే అల్లు అర్జున్-లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లోని చిత్రం ప్రారంభమవుతుందనే ఊహాగానాలు గతంలో వినిపించాయి. దీంతో బన్నీ అభిమానులు కాస్త నిరాశకు గురయ్యారు.


అయితే ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం.. ఈ నవంబర్ నుంచే ‘ఏఏ23’ సినిమా అధికారికంగా లాంచ్ కానున్నట్లు, ఆ తర్వాత రెగ్యులర్ షూటింగ్ కూడా ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. దీంతో అల్లు అర్జున్ ఒకవైపు ‘రాకా’, మరోవైపు లోకేష్ కనగరాజ్ సినిమాల షూటింగ్స్‌లో ఏకకాలంలో పాల్గొనబోతున్నట్లు తెలుస్తోంది. ఇలా రెండు సినిమాల షూటింగ్స్‌లో ఒకేసారి పాల్గొంటుండటంతో ఈ రెండు చిత్రాలు కూడా తక్కువ గ్యాప్‌లోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తమ అభిమాన నటుడు ఒకేసారి రెండు సినిమాల్లో నటిస్తూ, తక్కువ గ్యాప్‌లోనే సినిమాలను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ప్లాన్ చేస్తున్నాడని తెలియడంతో బన్నీ అభిమానులు తెగ ఆనందపడుతున్నట్లు తెలుస్తోంది.

# సైకోటిక్ మూడ్‌లో డార్లింగ్!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న వరుస ప్రాజెక్టులలో ‘స్పిరిట్’ ఒకటి. సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో టీ-సిరీస్, భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌పై భూషన్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా, కృష్ణన్ కుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా.. ప్రధాన అంశాలు చిత్రీకరిస్తున్నారు మేకర్స్. ఇదిలా ఉంటే.. ఈ సినిమాలో ప్రభాస్ పోలీస్ పాత్రలో కనిపించన్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా ప్రభాస్ ఎంట్రీ సీన్‌కు సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ నెట్టింట వైరల్ అవుతున్నది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న సమాచారం మేరకు, సెంట్రల్ జైల్లో భారీ గందరగోళంతో సినిమా ఓపెన్ అవుతుందని, ఖైదీల భయంతోనే ప్రభాస్ పాత్ర పవర్‌ను ఎస్టాబ్లిష్ చేస్తారని టాక్. ముఖ్యంగా ఖాకీ యూనిఫామ్‌లో ప్రభాస్.. పాత హిందీ పాట వింటూ కూల్‌గా జైల్లోకి ఎంట్రీ ఇచ్చే సీన్ డిఫరెంట్‌గా ఉండబోతుందట. డ్రమ్స్, భారీ డైలాగ్స్‌కు బదులుగా సైలెంట్‌గా, డార్క్ అండ్ సైకోటిక్ మూడ్‌లో ప్రభాస్‌ను వంగా పరిచయం చేయనున్నారనే టాక్ ఫ్యాన్స్‌లో హైప్ పెంచుతోంది. కాగా.. ఈ మూవీలో త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తుంది. హర్షవర్ధన్ రమేశ్వరన్ సంగీతం అందిస్తున్నాడు. వచ్చే ఏడాది మార్చి 5న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్.

# ‘డీసీ’కి మహేష్ ఫిదా






కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనకరాజ్ హీరోగా మారి నటించిన సరికొత్త చిత్రం ‘డీసీ’. విలక్షణ దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో బాలీవుడ్ భామ వామికా గబ్బి హీరోయిన్‌గా నటించింది. అయితే ఆగస్ట్ 7న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద విజయాన్ని సాధిస్తూ, థియేటర్లలో దూసుకుపోతోంది. అరుణ్ మాథేశ్వరన్ మేకింగ్ స్టైల్, రా అండ్ రస్టిక్ టేకింగ్‌కు యంగ్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ తోడవ్వడంతో ఈ సినిమాకు సినీ ప్రముఖుల నుంచి విశేష ప్రశంసలు అందుతున్నాయి. తాజాగా ఈ చిత్రాన్ని చూసిన సూపర్ స్టార్ మహేష్ బాబు ‘డీసీ’ చిత్రంపై ప్రశంసల జల్లు కురిపించారు.

సోషల్ మీడియా వేదికగా ఆయన స్పందిస్తూ.. “‘డీసీ’ చాలా ఒరిజినల్ అండ్ అవుట్‌స్టాండింగ్ సినిమా. సినిమా చూస్తున్నంత సేపు చాలా కూల్‌గా అనిపించింది. ప్రతీ సీన్‌నూ ఎంతగానో ఆస్వాదించాను. దర్శకుడు, నటీనటులు, చిత్ర యూనిట్ అందరికీ నా హృదయపూర్వక అభినందనలు” అని ట్వీట్ చేశారు. ప్రస్తుతం మహేష్ బాబు చేసిన ఈ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. సూపర్ స్టార్ నుంచి ఇలాంటి అద్భుతమైన రెస్పాన్స్ రావడంతో సంగీత దర్శకుడు అనిరుధ్ ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. దర్శకుడిగానే కాకుండా నటుడిగానూ లోకేష్ కనకరాజ్ సరికొత్త అవతారంలో మెప్పించడంతో ఈ సినిమా ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది.